# మనం వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

శుక్రవారం, నవంబర్ 17, 2023 పేజీలు :




## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
# ఎన్నికల ప్రచార యాత్ర ప్రారంభం

### స్వాగతం పలికిన రామచంద్రపురం ప్రజలు



**పాలకుర్తి/దేవరుప్పుల, నవంబరు 16, మనం న్యూస్ :** దేవరపుల మండలంలో ఎన్నికల ప్రచారం మంత్రి దయాకర్ రావు గురువారం ప్రారంభించారు. రామచంద్రపురం గ్రామ ప్రజలు బతుకమ్మలు, కోలాటాలు, పూలతో, హారతులతో ఘనస్వాగతం పలికినారు. ప్రజలతో కలిసి నాట్యం చేసి, గ్రామ దేవతలను దర్శించుకున్నరు. జానపద గాయని కనకవ్వ, రెలారే ఫేం గంగ ల పాటలు, వాటికి అనుగుణంగా నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. గ్రామ ప్రజలతో గ్రామ సర్పంచ్ నాగంపల్లి బక్కమ్మ మాట్లాడుతూ ఈ గ్రామం దయన్న నాయకత్వంలో అన్ని విధాలా అభివృధి చెందిందని, మళ్ళీ అదే విధంగా ఓటు వేసి గెలిపించి విజయోత్సవ సభ కూడా ఇక్కన్నుంచే చేయాలన్నారు. అనంతరం ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ నాకు ఘన స్వాగతం చెప్పిన అక్క చెల్లెమ్మలు, యువకులు, వృద్దులకు ధన్యవాదాలని, ఓటు వేసే ముందు మన భవిష్యత్ గురించి ఆలోచించాలన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి 10 ఏళ్ల లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి బేరీజు వేసుకోవాలన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడ్డి కి మన కష్టకాలం ఎలా తెలుసు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామానికి నాణ్యమైన రోడ్లు, కరెంట్, పచ్చని పొలాలు దర్శనమిస్తున్నాయన్నారు. వృద్దుల పెన్షన్ 5 వేలకు, రైతు బంధు 16 వేలకు పెంచుతామని, కూలీ పనులకు వెళ్లేవారికి నెలకు 3 వేల బృతి, 5 లక్షల భీమా కూడా చేస్తామని, ఇల్లు లేని వారి అందరికీ డబుల్ బెడ్రూం ఇళ్ళు, సొంతంగా ఇల్లు కట్టుకున్న వారికి 5 లక్ష రూపాయలు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలపై అనుచితంగా మాట్లాడే
# కడియంపై ఫైరయిన ఇందిర

- ప్రజల ఆశీర్వాదంతో గెలిచి తీరుతా
- స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర





**రఘునాథపల్లి, నవంబర్ 16, మనం న్యూస్ :** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజలు అన్ని విధాలుగా దోపిడి అన్యాయానికి గురవుతున్నారని స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రఘునాథపల్లి మండలంలోని వెల్ది, అశ్వరావుపల్లి, జఫర్ గూడెం, చర్లతండా, కుసుంబాయి తండా, రామన్నగూడెం, నారాయణ పురం, ఇబ్రహీంపురం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. హస్తం చేతిలో ఓడిపోతానే భయానికి గురైన కడియం శ్రీహరి అబద్ధత భావంతో మహిళనైన నన్ను నడుముల గురించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అనే పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు. రైతుల గురించి అన్ని వర్గాల ప్రజల గురించి ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరిట రైతులను అధికార పార్టీ నేతలు నిండా ముంచారు, తరుగు పేరుతో నష్టపోయిన రైతులు బిఆర్ఎస్ పార్టీకి -మిగతా 2లో

## పాలకుర్తి గడ్డమీద
# కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం





- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని యశస్విని రెడ్డి

**పాలకుర్తి, నవంబరు 16, మనం న్యూస్ :** మండలం లోని గుడి కుంట తండా, మంచుప్పుల, చెన్నూరు, మైలారం, సిర్సన్న గూడెం, వల్మీడీ, ముత్తారం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ - పల్లె పల్లెకు ఝూన్సమ్మ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డికి గురువారం ప్రజలు బతుకమ్మలతో, బోనాలతో ప్రజలు ఘన స్వాగతం పలికారు. సినియర్ జర్నలిస్ట్ విఠల్ రావు తో నిర్వహించిన సభలో యశస్విని రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కేవలం -మిగతా 2లో

## వరంగల్ పశ్చిమలో
# కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతున్న ప్రజలు



- బిఆర్ఎస్, బిజేపి పార్టీల పై అసహనంతో పార్టీల నుండి భారిగా చేరికలు
- ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ పై అసహనం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు



**హనుమకొండ, నవంబర్ 16, మనం న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 10, 53,47 డివిజన్ లకు కు చెందిన పలువురు నాయిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హనుమకొండ లోని విశాల్ భవన్ లో గురువారం 10 వ డివిజన్ నుండి కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, డివిజన్ అద్యక్షుడు ఎస్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో, -మిగతా 2లో

## మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మంత్రి

### -ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉష దయాకర్ రావు



**పాలకుర్తి, నవంబర్ 16, మనం న్యూస్ :** పాలకుర్తి మండలం నర్సింగాపురం తండా గ్రామంలో అనారోగ్యంతో మరణించిన గూగులోతు చిన్నా కుటుంబ సభ్యులను రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉష దయాకర్ రావు పరామర్శించినారు.

## కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

### -అరూరి రమేష్ అధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఇద్దరు ఎంపిటిసిలు



**పర్వతగిరి, నవంబర్ 16, మనం న్యూస్ :** పర్వతగిరి మండలం దౌలత్ నగర్ ఎంపిటిసి మాలోత్ కాంతమ్మ - లాలూ, గోపనపల్లి ఎంపిటిసి సురం రమేష్ గురువారం కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వీరికి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

## వరంగల్ పశ్చిమలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతున్న ప్రజలు



**మొదటి పేజీ తరువాయి....** 47 వ వ డివిజన్ కి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమురవెల్లి రమేశ్, 53 వ డివిజన్ నుండి పలువురు డివిజన్ అధ్యక్షులు బాబాయ్, ఎర్ర మహేందర్ ఆధ్వర్యంలో, అదే డివిజన్ కు చెందిన పలువురు ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్ ఆధ్వర్యంలో నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.హనుమకొండ లోని విశాల్ భవన్ లో 47 వ డివిజన్ కి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమురవెల్లి రమేశ్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.53 వ డివిజన్ నుండి చేరిన వారిలో జన్నారపు లక్ష్మి, జన్నారపు శ్రీనివాస్, బైరి సమ్మయ్య, బైరి కొమురమ్మ, బైరి రాజ్ కుమార్, బైరి సుమలత, కన్నం శంకరయ్య, కన్నం రాజు, కన్నం శ్రీకాంత్, కన్నం రాధిక, కోదురుపాక సమ్మయ్య, కోదురుపాక రాణి, జవాజీ లత, పారనంది గట్టుమల్లు, ప్రమీల, అమర్, కేతిరి రాజమ్మ, సమ్మెట అరుణ దాదాపు 100 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, మాజీ కార్పోరేటర్ గుంటి కుమార్, డివిజన్ అధ్యక్షులు ఎస్ కుమార్ యాదవ్, బాబా భాయి, మొహమ్మద్ అంకుష్, క్రాంతి భరత్, ఇప్ప శ్రీకాంత్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌ను గద్దె దింపి ప్రజల కష్టాలను తొలగిస్తా

### -తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు ఒక్కసారి అవకాశం ఇవ్వండి

### -మాజీ మంత్రి వర్యులు కొండా సురేఖ



**వరంగల్, నవంబర్ 16, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 23 వ డివిజన్లో గడపగడపకు సురేఖమ్మ అనే కార్యక్రమంలో భాగంగా గడపగడపకు తిరుగుతూ ప్రజలకు సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటి ప్రచారంలో వివరించడానికి మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గోపాల స్వామి గుడి, పద్మశాలి ఫంక్షన్ హాల్, ఎలగం శ్రీను, లైన్ మాస్టర్, హెూటల్ 80 ఫీట్ రోడ్, ఇందిరా గాంధీ విగ్రహం,మార్కండేయ టెంపుల్, ముస్లిమ్ వాడ, తుమ్మలగుంట మైసమ్మ గుడి, బాల సంఘం, ఎలక్ట్రిసిటీ ఆఫీస్ ఏరియా ప్రాంతాలలో వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండా సురేఖ గడపగడపకు సురేఖమ్మ అనే కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ సురేఖ మాట్లాడుతూ వచ్చె ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, అధికారంలోకి రాగానే హామీలన్నింటినీ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడం ఖాయమని పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అందిస్తూ ప్రజా శ్రేయస్సు ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ గెలుపుకు యువత కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నింటినీ, అమలు చేస్తుందని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అందరూ బలపరచాలని కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం టిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలతో కూరుకుపోయిందని ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేక పోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అట్టడుగు వర్గాల నుంచి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని తెలియజేశారు. గతంలో తాను చేసిన అభివృద్ధి తప్ప ఇప్పుడు ఏమి అభివృద్ధి జరగలేదని ఈ దోపిడీ ప్రభుత్వాన్ని అంతమొందించడానికి ప్రతి ఒక్కరూ చేయి గుర్తుపై ఓటు వేయాలని మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కాంటెస్ట్ కార్పోరేటర్లు, మహిళ నాయకులు, కార్యకర్తలు, కొండ అభిమానులు, ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## పాలకుర్తి గడ్డమీద

# కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**మొదటి పేజీ తరువాయి....** కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయిందని, తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ మారుస్తానని చెప్పి, అప్పుల కుప్పగా మార్చిన ఘనత కెసిఆర్ దన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పదు, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అర్హులందరికీ ఆరు గ్యారెంటీ కార్డులు అమలుచేసి మాట నిలబెట్టుకుంటామని, తొర్రూరులో జరిగిన సభలో కేసీఆర్ గిరిజనులకు గిరిజన బంధువు ఇస్తానని, మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, గతంలో చెప్పిన దళిత బంధు ఏ ఒక్క లబ్ధిదారునికి ఇవ్వకపోగా, ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవడానికి గిరిజన బంధు మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. గిరిజన సోదరులకు పెద్దపీట వేసిన పార్టీ కాంగ్రెస్ మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన బలరాం నాయక్ ను కేంద్రమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ రాబోయే ఎన్నికల్లో ఓటు వేసే ముందు గిరిజన సోదరులు, ప్రజలందరూ ఒకసారి ఆలోచించాలని, తొమ్మిది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని, రాబోయే 15 రోజులు నాకోసం కష్టపడండి, వచ్చే ఐదు సంవత్సరాలు మీకోసం కష్టపడతామన్నారు. ఎమ్మెల్యేగా నేను గెలిచిన తర్వాత నాకు వచ్చే జీతాన్ని నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసం ఉపయోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## మహిళలపై అనుచితంగా మాట్లాడే...

**మొదటి పేజీ తరువాయి...**గుణపాఠం చెప్తారని అన్నారు. సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో .ప్రజల ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు మాయమాటలు చెప్పి డబ్బు సంచులతో మరోసారి మోసం చేయాలని చూపిస్తున్న అవినీతి బిఆర్ఎస్ ఎమ్మెల్యే ను ఈసారి ఎలాగైనా ఓడించాలన్నారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలు విస్మరించి తన ప్రయోజనాలను మాత్రమే నెరవేర్చుకున్న ఎమ్మెల్యే ప్రజలకు చేసిన అన్యాయాన్ని గ్రామాల్లో వివరిస్తూ ప్రచారం సాగింది దారి పొడవునా ఆమెకు మహిళలు కుంకుమ బొట్టు, మంగళ హారతులు ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి అపూర్వ స్వాగతం పలికారు. ప్రచారంలో పాల్గొన్నవారిలో మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసం పల్లి లింగాజి, ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, దిలీప్ రెడ్డి జిల్లా నాయకులు మంద రమేష్, ఎడ్ల భాస్కర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్, కవాటి భాస్కర్ యాదవ్, ఎంపీటీసీలు పేర్నె ఉషా రవి, అల్లిబిల్లి కృష్ణ, గ్రామ అధ్యక్షులు కవాటి రవి, మండల నాయకులు, సర్పంచులు, వార్డు మెంబర్లు, యువకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### అధికారంలోకి వస్తుంది కాంగ్రెస్
### ఆరు గ్యారెంటీలను ఇస్తుంది కాంగ్రెస్
### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర

రఘునాథపల్లి : రఘునాథపల్లి మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర పాల్గొన్నారు. రచ్చబండ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మాట్లాడుతూ నాయకులు ఇప్పటివరకు ఏమి పట్టించుకోలేదని మాకు ఇండ్లు కట్టేయలేదని గ్రామ మహిళలు మాట్లాడుతూ రైతు రుణమాఫీ ఇంకా కాలేదని 30 గుంటలు ఎకరం రెండెకరాలు ఉన్న రైతుల పరిస్థితి మరి అధ్వానంగా ఉంది అని గ్రామానికి రోడ్లు నిర్మించాలని మరియు పక్క ఇల్లు కట్టేయాలని చేయాలని కోరడం జరిగినది. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసింది కానీ నేటి కేసీఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాలు గడిచిన ఒక రైతులుకు పూర్తిగా రుణమాఫీ చేసిన దాఖలు లేవు కొత్తగా రుణాలు ఇచ్చిన సందర్భం లేదు ఆనాడు రైతులకు సబ్సిడీ కింద ఎరువులు వ్యవసాయ పనిముట్లు డ్రిప్ పైపులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది విద్యార్థుల కోసం ఫ్రీ ఎంఎంఎస్మెంట్ పథకం, పేద మరి మధ్య తరగతి ప్రజల ఆరోగ్య నిమిత్తం ఆరోగ్యశ్రీ కార్డును మహిళలకు పావుల వడ్డీ రుణాలు అభయస పథకం భూమిలో నిరుపేదలకు కరువు పని ద్వారా వారికి జీవన భృతి కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే కావున కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకురాళ్ళు, యువజన నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి " నిర్మల" గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



**పాలకుర్తి, నవంబర్ 16, మనం న్యూస్ :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి అభ్యర్థి యశస్విని రెడ్డి సమక్షంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణ మూర్తి గౌడ్, నిర్మల గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలం, నిర్మల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ గద్దెను స్థాపించి పార్టీ కోసం అనుక్షణం కష్టపడిన వ్యక్తులు, ఇప్పుడు కొత్త నాయకులు వచ్చి అరాచక, అవినీతి, రాజకీయం చూడలేక ఈరోజు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారిలో నల్ల నరేందర్, లేగ అమర్నాథ్ రెడ్డి, వడ్లకొండ ఉప్పలయ్య, సోప్పరి పరుశరాములు, ధారబోయిన బాలరాజు, మేడ ఉప్పలయ్య, మలిపెద్ది రాంరెడ్డి, బత్తిని యాదగిరి, కాసర్ల నర్సిరెడ్డి, నాగటి శ్రీను ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వడ్లకొండ ప్రశాంత్, కొత్త రాంరెడ్డి, కాడబోయిన వెంకన్న, కాడబోయిన రాజు, మేడ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ తెలంగాణ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరిక

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సింగపురం ఇందిర



**రఘునాథపల్లి, నవంబర్ 16, మనం న్యూస్ :** రఘునాథపల్లి మండల పరిధిలోని జాఫర్ గూడెం గ్రామానికి చెందిన వైఎస్సార్ తెలంగాణ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కావటి మహేందర్ గ్రామ శాఖ కార్యదర్శి సిరికొండ ఎల్లాచారి గ్రామ శాఖ సభ్యులు సిద్ధగోని వెంకటరమణ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది.

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ కాంగ్రెస్ లో చేరిక

### -ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి



**పాలకుర్తి, నవంబర్ 16, మనం న్యూస్ :** బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రాఘవరావు పాల కుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ పాలకుర్తి అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపు కోసం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

### -జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య
### -సాధారణ పరిశీలకులు ఎస్. షణ్ముగ రాజన్ సమక్షంలో నిర్వహణ



**వరంగల్, నవంబర్ 16, మనం ప్రతినిధి :** పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు పి. ప్రావీణ్య పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎస్. షణ్ముగ రాజన్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 106 వరంగల్ తూర్పు, 107 వర్ధన్నపేట, 103 నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు 791 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 3626 మందిని రెండవ విడత ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందని అన్నారు. అందులో 909 మంది ప్రిసైడింగ్ అధికారులు, 909 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 1818 మంది ఇతర పోలింగ్ అధికారులున్నారు. ప్రతి టీములో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇద్దరు అదర్ పోలింగ్ ఆఫీసర్లు ఉంటారన్నారు. ర్యాండమైజేషన్ ద్వారా నియమించిన వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియలో పోలింగ్ సిబ్బందిని పోలింగ్ బూతుల వారిగా కేటాయిస్తారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఈఓ, ఆర్డీఓ వాసు చంద్ర, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, ఎన్ఐసి అధికారి అప్పి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేఆర్ నాగరాజుకి సంపూర్ణ మద్దతు తెలిపిన యాదవులు

### -కార్యకర్తలను సమాకుర్చడంలో తమవంతు కృషి లో నిమగ్నమైన నాయకురాలు తొర్రి పద్మ
### - శ్రమకి తగ్గ ఫలితంగా అధిష్టాన ప్రశంసలతో పద్మకి దక్కిన గౌరవం




**వర్ధన్నపేట, నవంబర్ 16, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలంలోని ఏనుగల్ గ్రామానికి చెందిన యాదవ సంఘం సభ్యులు యాదవ సంఘం తరపున కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజ్ గెలుపుకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాదవ సంఘం పెద్దమనుషులు గాలి జంగలిపెల్లి ఐలయ్య, తొర్రి కుమారస్వామి, జంగిలి రాములు, బైకని రాములు, గాలి బాలయ్య, తొర్రి కుమారస్వామి, జక్కుల కట్టమలు, జక్కుల కుమారస్వామి, తొర్రి కొమురయ్య, తొర్రి రమేష్, తొర్రి రాజు, పెద్ద కాసు, చిన్న చంద్రమౌళి, శీలం మహేందర్, శీలం చెన్నకేశవులు, జంగిల్ వీరయ్య, జక్కుల కొమ్మాలు, మేకల మల్లయ్య, వక్కల రాజు, తొర్రి సంపత్ గాలి స్వామి మంద రాజు, ముద్రబోయిన హరీష్, ముద్రవేయున సురేష్, పెండ్లి సాంబయ్య, గాలి చిన్నస్వామి, శీలం శంకర్, లింగం, శీలం మల్లయ్య, మద్దూరి బాలచందర్, కత్తుల బిక్షపతి, జంగిలి కేదారి, బైక్ అనిఐలయ్య, మద్దూరి రాజలింగం, జంగిల్ కరుణాకర్, బోళ్ల వీరస్వామి, పెద్ద జక్కుల మల్లేశం, గాలి రంజిత్, గాలి రమేష్, మంద కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి






**నర్మెట్ట, నవంబర్ 16, మనం న్యూస్ :** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఓటరు ఎలాంటి ప్రలోభాగాలకు లొంగకుండా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి, నోడల్ అధికారి వినోద్ కుమార్ అన్నారు. మండల కేంద్ర గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన ఓటర్ల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి ఓటరు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండాస్వేచ్ఛ యుత వాతావరణంలో నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటర్ గుర్తింపు కార్డు ఆధార్ కార్డు పాన్ కార్డు పాస్పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్ పట్టేదారు పాసుబుక్ విద్యుత్ బిల్లు రేషన్ కార్డ్ బ్యాంకు పాస్ బుక్ ఎంప్లాయ్మెంట్ గుర్తింపు కార్డు తదితరములైన ఏవేని 12 ఇంటిలో ఒకటి చూయించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చు అని తెలిపారు. 18 ఏళ్ల నిండిన ప్రతి యువతీ యువకులు తమ పేరును ఓటర్ లిస్ట్ లో నమోదు చేయించుకోవాలని ప్రస్తుతం ఓటు హక్కు కలిగి ఉన్న ఓటర్లు తమ పేర్లను జాబితాలో సరి చూసుకోవాలని 80 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు పోలింగ్ బూత్ కు రాలేని దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రమాదేవి ఏసిడిపిఓ విక్టోరియా ఇంచార్జి సూపర్వైజర్ వసంత, పంచాయతీ కార్యదర్శి రెడ్డి, శ్యామల, శ్వేత, అంగన్వాడీలు స్వరూప, రజిత, విజయలక్ష్మి, శోభారాణి, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్

**-ఆ పార్టీకి రాజీనామా చేస్తూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక**



**వరంగల్ సంగెం, నవంబర్ 16, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలోని సంగెం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల గంగాధర్ రావు, పోశాల సదానందం ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నీటిలో మునిగే నావ అని ఆ పార్టీని ఎవరుకూడ విశ్వసించే పరిస్థితిలో లేరని అన్నారు. నాలుగు రోజుల్లో పరకాలలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుందని అన్నారు. పారీపై, నాపై నమ్మకంతో పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటామని, సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యుగేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో బిఆర్ఎస్ ముమ్మర ప్రచారం



**బచ్చన్నపేట, నవంబర్ 16, మనం న్యూస్ :** బచ్చన్నపేట మండలం లోని పోచన్నపేట, చిన్నరామన్ చర్ల, గ్రామాల్లో గురువారం జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి కి మద్దతుగా మహిళా జాగృతి కమిటీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గత 9 ఏళ్లలో కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై, ఇంటింటా పొందిన సంక్షేమ పథకాలపై వివరించారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీ లు, నాయకులు మహిళా కమిటీ తో కలిసి ప్రచారం చేశారు. మరోసారి బిఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. పోచన్నపేట ఇంటింటా ప్రచార కార్యక్రమంలో మండల మహిళా సంఘం అధ్యక్షురాలు మద్దికుంట రాధారెడ్డి, జాగృతి మండల మాజీ అధ్యక్షురాలు పిన్నిట్టి కావ్యశ్రీ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీటీసీ మామిడి అరుణ ఐలయ్య, మాజీ సర్పంచ్ కంసానీ మమతా మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చింతపండు బాలకృష్ణ, బూడిగే నవీన్, నర్సిములు, జుల క్రిష్ణ, గద్ద శ్రీనివాస్, దొమ్మట వెంకటేష్, నర్సింగ రాజు, మామిడి లక్ష్మి, గందల స్వరూప, క్రాంతి, వానరసి మార్క్, బాలయ్య, సతీష్, కాంసాని జగన్ రెడ్డి, వార్డు సభ్యులు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు



**పాలకుర్తి, నవంబర్ 16, మనం న్యూస్ :** మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం అవుతాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తండాల సోమన్న రజిత కూతురు పావని రమ్య పవన్ వివాహానికి, ఎల్బీ తండా సర్పంచ్ తారపూల్ సింగ్ కూతురు మౌనిక వంశీధర్ నాయక్ వివాహాలకు రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి శ్రీమతి ఉషా దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# పరకాల అభివృద్ధి చేసిన నాయకుడు ధర్మన్న

**- వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్**

**- అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందింది**

**- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**





**పరకాల, నవంబర్ 16, మనం న్యూస్ :** పరకాల మండలంలోని నాగారం గ్రామంలోఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ పాల్గొన్నారు. వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ పని చేసిన నాయకుడు, పరకాల అభివృద్ధి చేసిన నాయకుడు గతంలో ఎవరు లేరని, అభివృద్ధి చేసిన నాయకుడు ఒక్క ధర్మారెడ్డి ని, ధర్మారెడ్డి అన్ని కులాల వారిని సమన్యాయం చేస్తూ నియోజకవర్గంను ముందుకు తీసుకువెళ్తున్నారని, గుండా ఇజం లేని రాష్ట్రంగా ఉండాలంటే, ప్రశాంత వాతావరణం ఉండలాంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఉండాలని అన్నారని, కారు గుర్తు మీద ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వరంగల్ జిల్లా మొత్తంలోనే ఎక్కువ నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంను అభివృద్ధి చేసారని అన్నారు. పరకాల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత రైతు లోకం మంచిగా ఉండాలని వ్యవసాయ స్థిరీకరణ కేసీఆర్ చేసారని, రైతుకు భూమి, నీళ్లు, ఉండాలనుకొని, స్వపరిపాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించారని అన్నారు. రైతుకు అండగా పెట్టుబడి సాయం చేస్తున్నామని, ప్రపంచంలో ఎవ్వరు ఇవ్వని విధంగా రైతు బంధు ఇస్తున్నామని దానిని త్వరలోనే రూ.16 వేలకు పెంచుతున్నామని అన్నారు. రైతు బీమా కింద రైతులకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ కల్పిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 3 గంటల కరెంట్ ఇస్తామని, రైతు బంధు బద్ చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులే బాహాటంగానే చెప్పుతున్నారని, అలాంటి వారి నమ్మి తెలంగాణ రాష్ట్రంను వారి చేతిలో పెట్టితే తెలంగాణ రాష్ట్ర అన్నదాతలు మళ్ళీ ఆగమాగం అవుతారని అన్నారు కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మకూడదని అన్నారు. విద్య, వైద్యం సహా అనేక రంగాల్లో తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రగతి సాధించిందని, పరకాల నియోజకవర్గంలోనే 2 బిసి గురుకులాలు, ఒక మైనార్టీ, ఒక సోషల్ వేల్ఫేర్ వచ్చాయని, మొత్తం రాష్ట్రంలోనే 1022 గురుకులాలు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని అన్నారు. విభజించేందుకు కుట్రలు చేస్తుందని, దేశంలో బీజేపీ ప్రభుత్వం 150 మెడికల్ కాలేజీలు పెట్టిందని, కానీ 100 లేఖలు రాసిన తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదని తెలిపారు. మోటర్లకు మీటర్లు పెట్టనందుకు ఏటా రూ.5 వేల కోట్ల చొప్పున రూ.25 వేల కోట్ల నిధులకు కోత పెట్టిందని ఆరోపించారు. అలాంటి బీజేపీకి ఓటేందుకెయ్యాలని నిలదీయాలని అన్నారు. అన్ని రకాలుగా రాష్ట్రం అభివృద్ధి జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేవూరి గెలుపుకై కాంగ్రెస్ పార్టీ 56వ బూత్‌లో ఇంటింటి ప్రచారం



**పరకాల, నవంబర్ 16, మనం న్యూస్ :** పరకాల నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి గెలుపుకై పరకాల పట్టణంలోని రెండో వార్డు 56 బూత్ కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ నెరవేర్చినందున పేద ప్రజల కోసం పాటుపడే రీతిలో న్యాయం జరగాలని అన్నారు ఆరు గ్యారెంటీ లను, వారి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అధికారంలోకి వచ్చిన వెంటనే అందరికీ లబ్ధి పొందేలా చేస్తుంది. అన్నారు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని ప్రజలను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి కాంగ్రెస్ నాయకులు మడికొండ చంగల్, బొచ్చు కట్టయ్య, బొచ్చు మోహన్, మడికొండ లలిత, చేగువీర యూత్ అధ్యక్షులు బోచ్చు అనిల్ యూత్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వార్డులలో తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది.

# సమాజ అభివృద్ధిలో కవి గాయకుల పాత్ర అమోఘం

**కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**కాజీపేట, నవంబర్ 16, మనం న్యూస్ :** సామాజిక సమస్యలపై రచనలు చేసి పాటల ద్వారా చైతన్యం నింపుతూ సమాజ అభివృద్ధికి దోహదపడే కవి, గాయకుల పాత్ర అభినందనీయమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. నవంబర్ ముప్పైన రాష్ట్ర వ్యాప్తంగా జరుగబోయే శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు వినియోగంపై పాట ద్వారా అవగాహన కల్పించుకు జిల్లా బాలల పరిరక్షణ విభాగంలో ప్రొటెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న సౌరం ప్రవీణ్ కుమార్ (కళాశ్రీ) రాసిన "ప్రజాస్వామ్య మనుగడకు ఓటు ఆయుధం" పాటను స్థానిక కాజీపేట పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న రావెళ్ళ రామారావు స్వరకల్పన గానం చేయగా గురువారం కలెక్టర్ ఛాంబర్లో సంబంధిత పాట సిడి ని ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న సామాజిక సమస్యల పరిష్కారం కోసం మరెన్నో రచనల ద్వారా మార్పు తీసుకురావాలని, ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో రాసిన పాటను ప్రజల్లోకి చేరేలా ఓటు శాతాన్ని పెంచుటకు పలు సామాజిక మాధ్యమాల ద్వారా అందించి ప్రజా చైతన్యం కల్పించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గీత రచయిత సౌరం ప్రవీణ్ కుమార్ (కళాశ్రీ), గాయకుడు రావెళ్ళ రామారావు, సంగీత దర్శకుడు ఎస్ వరుణ్ నజరాయ్ ను అభినందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, జిల్లా ఎన్నికల నోడల్ అధికారి హరి ప్రసాద్, పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు లక్ష్మణ్ కుమార్, ఐ అండ్ పిఆర్ డీఈ భూపాల్, జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి పి సంతోష్ కుమార్, డి నగేష్, సంగి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కారకులా.. అవినీతి పాలకులా





**- బిఆర్ఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్**

**- ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు**

**పర్వతగిరి, నవంబర్ 16, మనం న్యూస్ :** 60 ఏళ్ల అవినీతి పాలనను గుర్తు చేస్తున్న కాంగ్రెస్ కావాలా.. దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న అభివృద్ధి కారకులు కావాలా నిర్ణయించాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ ప్రజల గోసలు తీర్చి అభివృద్ధి బాసల నెరవేర్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలో ప్రజలు నిర్ణయించాలని వర్ధన్నపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ కోరారు. పర్వతగిరి మండలం ఎబి తండా, చింత నెక్కొండ, బట్టు తండా, తూర్పు తండా, గుగులోత్ తండా, ఏనుగల్, మాల్యా తండా, ముడేత్తుల తండా, శ్రీనగర్, కొంకపాక, గోపనపల్లి, అనంతారం గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామగ్రామాన మహిళలు బతుకమ్మలు, బోనాలు, కోలాటాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా బిఆర్ఎస్ నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. డప్పుచప్పుళ్ళ, జై బిఆర్ఎస్ నినాదాలతో ఎన్నికల ప్రచారం హోరెత్తింది. గ్రామాలన్నీ గులాబీమయంగా మారాయి. ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరిస్తూ జోష్‌గా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి రమేష్ పలు గ్రామాల కూడళ్ల లో మాట్లాడారు. గత ఆరు దశాబ్దాలుగా వెనుక బడిన అభివృద్ధిని కేవలం ఒక్క దశాబ్ది కాలంలోనే పూర్తి చేసుకున్నామని బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ తెలంగాణ రాష్ట్రంలో ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్ కు లేదనీ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే వారంటీ లేని గ్యారెంటీ కార్డును ప్రజలు నమ్మవద్దని తెలిపారు. గతంలో ఎన్నో ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ హయాంలో మంచినీరు, కరెంటు, మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేకపోయిందో ఒకసారి ప్రజలు ఆలోచించాలని అన్నారు. ఆచరణకు సాధ్యం కానీ హామీల పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ కు డిపాజిట్లు కూడా రాకుండా ప్రజలు తగిన రీతిలో బుద్ది చెప్పాలని తెలిపారు. బాధ్యతాయుతమైన బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోతోనే ప్రజలకు భరోసా అన్నారు. మన సమస్యలు మనమైతేనే పరిష్కరించుకోగలుగుతాం, మన కారు గుర్తుకు ఓటేసి కెసిఆర్ ను గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. తనను మరోసారి ఎమ్మెల్యేగా ఆదరిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కెసిఆర్, కేటీఆర్ ల సహకారంతో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మాలోత్ ప్రమీల, గటిక సుష్మ, బానోత్ విజయ, బట్టు అమ్మి, గుగులోత్ మోతిలాల్, దమ్మిశెట్టి సంధ్యారాణి, వర్కల రమేష్, పంజా మహేష్, తౌటి దేవేందర్, ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు ఎన్నికల ప్రచారం



**హసన్‌పర్తి, నవంబర్ 16, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు ఎన్నికల ప్రచారం హసన్ పర్తి మండలంలోన్ని వివిధ గ్రామాలలో జోరుగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయా గ్రామాల్లోని ప్రజలు మహిళలు బ్రహ్మ రథం పట్టగా జోరుగా జోష్ గా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగలపల్లి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల కార్యక్రమంలో కొత్తపల్లి, మల్లారెడ్డిపల్లి, అర్వపల్లి, సిద్దాపురం, బైరాన్‌పల్లి గ్రామాలలో రోడ్ షో నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో ఆయా గ్రామాలలో వివిధ పార్టీల నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని సెంటర్ల లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు కేఆర్ నాగరాజు పూలమాలలు వేశారు. అనంతరం ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ త్వరలోనే ఇందిరమ్మ రాజ్యం ఏర్పడుతుందని బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాల గురించి ఆయా గ్రామాలలోని ప్రజలకు మహిళలకు, యువతకు వివరించారు. ఆయా గ్రామాల ఆ ప్రజల నుండి విశేష స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ గుండా ప్రభాకర్, మంద రాజు, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు, పీసీసీ ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, తోకల లక్ష్మారెడ్డి, వెంకటరామిరెడ్డి ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపే మా లక్ష్యం

**- ముస్లిం, మైనారిటీల ఇంటింటి ప్రచారం**



**నల్లబెల్లి, నవంబర్ 17, మనం న్యూస్:** నల్లబెల్లి మండలంలోని మేడపల్లి, మూడు చెక్కలపల్లి, రంగాపురం, నల్లబెల్లి గ్రామాలలో ముస్లిం మైనారిటీలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేసి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది. నర్సంపేట ముస్లిం, మైనారిటీ పెద్దలు మొహమ్మద్ నబి సాబ్, మొహమ్మద్ ముర్షద్ సాబ్, నర్సంపేట మండల కో ఆప్షన్ మెంబర్ యం డి చాంద్ పాషా, నల్లబెల్లి మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి నజీమా నన్నేసాబ్, మైనారిటీ నర్సంపేట టౌన్ కార్యదర్శి ఎండి అజీజుద్దీన్, అక్బర్, అంకుష్, అబ్బాస్ అలీ, గౌస్ ముస్తక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**పాలకుర్తి/దేవరుప్పుల, నవంబర్ 16, మనం న్యూస్ :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో దేవరుప్పుల మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణ మూర్తి గౌడ్, కామారెడ్డి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు ఓడపెల్లి పుల్లయ్యల ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలం, కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు (మాజీ కాంగ్రెస్ పార్టీ (గ్రామ అధ్యక్షుడు) పులిపంపుల భాస్కర్, గోరోజు శ్రీనివాస చారి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారు పడమటింటి దుర్గరాజు, దండు అంజయ్య, పులిపంపుల సురేష్, సూదగాని యాకయ్య, కొడకంటి సత్తయ్య, శివరాత్రి యాదగిరి, చింత పూర్ణ చందర్, మరాఠీ యాదగిరి, చింత గణేష్, పెరుమాండ్ల సాయికుమార్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఓడపల్లి రవీందర్, ఓడపల్లి పూర్ణచందర్, ఓడపల్లి అంజయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు పులిపంపుల సురేష్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చింత నిఖిల్, కోశాధికారి మారేపల్లి మురళి, యూత్ అధ్యక్షుడు కొంగరి ఉమేష్, నారెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు

**-వివిధ గ్రామాల నుండి 20 కుటుంబాలు చేరిక**

**-ముమ్మాటికి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయం**

**-ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి**




**చెన్నారావుపేట, నవంబర్ 16, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండల కేంద్రంతోపాటు కొనాపురం గ్రామల నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్లబొల్లి మాటలతో పది సంవత్సరాలు కాలం వెల్లబుచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు తుంగలో తొక్కడం ఖాయమని. ముమ్మాటికి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. అధికారలో కి వచ్చిన వెంటనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని సోనియా చెప్పిందంటే అది కచ్చితంగా జరిగి తీరుతుందని. పేదల ప్రభుత్వం అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోరు వీరయ్య, కుండే కుమార స్వామి, బొంత శ్రీను, గుగు లోతు రవి కోనాపురం కి చెందిన నాయకులు కార్య కర్తలు పాల్గొ న్నారు.

# కిట్స్ వరంగల్-సెంట్రల్ లైబ్రరీలో బుక్ ఎగ్జిబిషన్






**వరంగల్, నవంబర్ 16, మనం న్యూస్ :** సెంట్రల్ లైబ్రరీ కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్‌డబ్ల్యు) 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విధ్యార్థులు, అధ్యాపకుల కోసం బుక్ ఎగ్జిబిషన్ నిర్వహించారని ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె వేణు మాధవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కెయు లైబ్రరీ సైన్స్ విభాగపు ప్రొఫెసర్ ఎం అంజయ్య పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి బుక్ ఎగ్జిబిషన్ ను కిట్స్ సెంట్రల్ లైబ్రరీలో ప్రారంభించారు. కళాశాలలో 2023 నవంబర్ 14 నుండి 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జరుపుకుంటుంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కెయు లైబ్రరీ సైన్స్ విభాగపు ప్రొఫెసర్ ఎం అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమ వినూత్న ఆవిష్కరణకు, ఆధునిక సాంకేతకతను జోడించడానికి గ్రంథాలయాలు ఐసిటి టూల్స్ తో కీలక పాత్ర ను పోషిస్తున్నాయి. పుస్తక పరిచయం, పఠనం వల్ల మానసిక ఆరోగ్యానికి, జ్ఞాన సముపార్జన కు తోడ్పడుతుంది అని సగర్వంగా తెలిపారు. కిట్స్ డిజిటల్ లైబ్రరీలో 1000 సరికొత్త శీర్షికలు 9000 డిజిటల్ జర్నల్స్‌తో పుస్తక ప్రదర్శనను అధ్యాపకుల, విద్యార్థుల కోసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విల్లే, పెయర్సన్, ఎస్‌బి, ఆక్స్‌ఫర్డ్, ఎల్సీవిర్ అనే ప్రముఖ పబ్లిషర్స్ యొక్క నూతనంగా ఆవిష్కరించిన పుస్తకాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ, ఎంపి కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి లక్ష్మీకాంతా రావు, కిట్స్ వరంగల్ కోశాధికారి పి నారాయణరెడ్డి సెంట్రల్ లైబ్రరీ సిబ్బందికి జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వహణ కు గాను లైబ్రరీ సిబ్బంది ని అభినందించారు. కిట్స్ వరంగల్ సంస్థ అందిస్తున్న సెంట్రల్ లైబ్రరీ సౌకర్యాల వినియోగంపై విద్యార్థులు దృష్టి సారించాలని కోరారు. తాజా సాంకేతిక డొమైన్‌లపై జ్ఞానాన్ని నవీకరించడానికి లైబ్రరీలో ఎక్కువ సమయం గడపడం చాలా ముఖ్యం. ఐస్క్వేర్ ఆర్ ఈ సంస్కృతిని పెంపొందించడానికి, లైవ్ ప్రాజెక్ట్‌ను రూపొందించడానికి విద్యార్థి సంఘం ప్రయోజనం కోసం మేము ఇ-వనరుల కోసం రిమోట్ యాక్సెస్‌ను కూడా ప్రవేశపెట్టాము ఇంచార్జ్ ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి రమేష్ రెడ్డి, మాట్లాడుతూ డిజిటల్ లైబ్రరీ, ప్రఖ్యాత జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్, 16115 శీర్షికలు, బ్యాక్ వాల్యూమ్‌లు ఉన్నాయని, 6022 ఇ-పుస్తకాలు, ఎఐసిటి ఈ తప్పనిసరి జర్నల్స్ సబ్‌స్క్రిప్షన్‌ల ద్వారా 50866 ఆన్‌లైన్ జర్నల్స్ తో 84575 పుస్తకాలు అత్యాధునిక లైబ్రరీ సౌకర్యాలను మా యాజమాన్యం కల్పిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం కోమల్ రెడ్డి, లైబ్రేరియన్ కె ఇంద్రసేనా రెడ్డి, లైబ్రరీ అడ్వైజరీ కమిటీ అధ్యక్షురాలు ప్రొఫెసర్ ఎం శ్రీలత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి రమేష్ రెడ్డి, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ డి ప్రభాకరా చారి, ఐటి విభాగాధిపతి డా సెంటిల్ మురుగన్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా ఎం శ్రీకాంత్, ఎం నిరంజన్ (అసిస్టెంట్ లైబ్రేరియన్), లైబ్రరీ సిబ్బంది, ప్రిన్సిపల్ ఆఫీస్ సూపరింటెండెంట్ జి రవీందర్ వివిధ విభాగాల డీన్స్, విభాగాదిపతులు, పలువురు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.







## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిట్యాల ఏఎంసీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్



**మొగుళ్ళపల్లి, నవంబర్ 16, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట గ్రామ ఉప సర్పంచ్ ఎండిగ నరసింహారావు-లక్ష్మీ శ్రీ దంపతుల కుమారుడు రాజేందర్-ప్రవళిక దంపతుల వివాహ వేడుకలు కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన చిట్యాల ఏఎంసీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ నూతన వధూవరులను ఆశీర్వదించి, నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, పిల్లాపాపలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ నుండి బిజెపిలో భారీగా చేరికలు

### -పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కాళీ ప్రసాద్



**పరకాల, నవంబర్ 16, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గం లో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి బిజెపిలో నిరంతర చేరికలపర్వం కొనసాగుతూనే ఉంది. గురువారం పరకాల పట్టణ బిజెపి కార్యాలయంలో నడికూడ మండలం నార్లాపూర్, పులిగిల్ల గ్రామాల, దామెర మండలం కోగిలవాయి, పరకాల మండలం వెల్లంపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు 200 మంది బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కాళీ ప్రసాద్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో బిజెపి పార్టీని ఆదరిస్తూ బిజెపి పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి పార్టీ ఒక్క కార్యకర్త ఇతర పార్టీ వందమంది కార్యకర్తలతో సమానమని, ప్రతి ఒక్కరు బిజెపి గెలుపుకై ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంతి లాల్, పరకాల పట్టణ ప్రచార కమిటీ ఇన్చార్జి దుబాసి వెంకటస్వామి, పరకాల పట్టణ అధ్యక్షుడుమార్త బిక్షపతి, నడికూడ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఆదరించి, ఆశీర్వదించండి...

### నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా : కడియం శ్రీహరి





**చిల్పూర్, నవంబర్ 16, మనం న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ఆదరించి ఆశీర్వదించండి, ప్రజా సంక్షేమాలతో పాటు నియోజక వర్గ రూపురేఖలు మారుస్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చిల్పూర్ మండల కేంద్రంలో పాటు చిన్న పెండ్యాల గ్రామాలలో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు విచ్చేసిన కడియం శ్రీహరికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ర్యాలీ నిర్వహించి ప్రచారం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేషన్ గన్పూర్ నియోజకవర్గ ప్రజలు తనను ఎమ్మెల్యేగా ఆదరించి, ఆశీర్వదిస్తే ప్రజా సంక్షేమాలతో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉంచుతానని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం మరొక్కసారి అధికారంలోకి రావాలని అందుకు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కుతో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాష్ట్ర మంత్రి వర్గంలో వివిధ శాఖలలో మంత్రిగా పనిచేసినప్పుడు నియోజక వర్గాన్ని అంచలంచలుగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్ళాను అన్నారు. అలాంటి ఆదరణ నేడు కూడా చూపెట్టాలని ఆయన కోరారు. తద్వారా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుండే విధంగా కృషి చేస్తానని కడియం శ్రీహరి అన్నారు. ఎన్నికల అప్పుడే గుర్తుకొచ్చే కాంగ్రెస్ పార్టీకి సరైన గుణపాఠం చెప్పి తరిమికొట్టాలని ఆయన అన్నారు. గత రెండు పర్యాయాలు అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీగా కూడా లేని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలో ప్రజల ఆదరణతో అభివృద్ధి పథకాలు చేపట్టిన బిఆర్ఎస్ పార్టీకి ఓటేయాలో ప్రజలే ఆలోచించాలని ఆయన అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రాష్ట్ర ప్రజల సుభిక్షంగా ఉండాలని ముఖ్య మంత్రి కేసీఆర్ లక్షల కోట్ల రూపాయల నిధులతో అనేక అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టినట్లు ఆయన గుర్తు చేశారు. రైతులకు నిరంతరంగా 24 గంటల కరెంటు, మిషన్ కాకతీయ ద్వారా సాగు నీరు, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, భారీ ప్రాజెక్టులు, రైతుబంధు, దళిత బంధు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్ల వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందని ఆయన అన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలను పక్క త్రోవ పట్టించేందుకు ప్రతిపక్షాల పార్టీలు ప్రజలను మభ్యపెడుతున్నారని, అలాంటి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పి రాష్ట్ర సుభిక్షంగా ఉండేందుకు ప్రజలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ చైర్మన్ పాకాల సంపత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజ్, సర్పంచ్ ఉద్యమారి రాజ్ కుమార్, చిల్పూర్ గుట్ట దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చిన్న పెండ్యాల సర్పంచ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో ప్రజా మ్యానిఫెస్టో



**పరకాల, నవంబర్ 16, మనం న్యూస్ :** పరకాల మండలంలోని పైడిపల్లి గ్రామంలోఎన్నికల ప్రచార కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి పాల్గొన్నారు. నాగారం గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాడు ఏ పేదలను, ఏ పేద వర్గాల ప్రజలను పట్టించుకోలేదని, కాబట్టి మంచి చేసే నాయకులను ఎన్నుకోవాలని ప్రజలను కోరినారు. కేవలం పదేండ్ల లో బిఆర్ఎస్ చరిత్రలో వినసటువంటి పనులు, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు, చేపట్టిందని చెప్పారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి గడపకు వెళ్లి ప్రజా మ్యానిఫెస్టోను వివరించాలాని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సెక్టోరియల్ అధికారులకు ఈవీఎం మెటీరియల్ శిక్షణ




**స్టేషన్ ఘన్పూర్, నవంబర్ 16, మనం న్యూస్ :** నవంబరు 30 వ తేదీన జరిగే శాసనస ఎన్నికలకు గాను ఎన్నికల రిటర్నింగ్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతి సెక్టోరియల్ అధికారులకు నిర్వహించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఘన్పూర్ సహాయ రిటర్నింగ్ అధికారి తహశీల్దార్ ఘన్పూర్, సీఈఓ అనిల్ కుమార్, డిఆర్డిఏ పిడి మొగులప్ప, డిప్యూటీ తహసీల్దార్ లు హరి ప్రసాద్, విజయ్ కుమార్ శిక్షణ నిపుణులు పి రాజేందర్, ఆర్ రామరావు, ఎన్నికల విధులకు కేటాయింపబడిన సెక్టోరియల్ ఆఫీసర్ లు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పరకాల యువత బిఆర్ఎస్‌లో చేరిక





**పరకాల, నవంబర్ 16, మనం న్యూస్ :** పరకాల పట్టణం లోని 2 వ వార్డు కి చెందిన 100 మంది యువత భారీగా పరకాల బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరడం జరిగింది. పార్టీ లో చేరిన వారు బొమ్మకంటి సాయి, గోవింద్ పరమేష్, అమనగంటి రాజేష్, రేండ్ల ప్రణయ్, అమగంటి రంజిత్, అమగంటి అఖిల్, కందమల్ల జయంత్, మొలుగురి సిద్దు, సిద్ధ దినేష్, గద్ద ఉదయ్, ఎండి హైమేద్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఅర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

**కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరిన యువత ......**

పరకాల పట్టణంలోని వీరా యూత్ అసోసియేషన్ సభ్యులు సుమారు 50 మంది పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ఆలోచిస్తున్నారని, వారు బిఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారని, పరకాల లో బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని అన్నారు. పార్టీలో చేరిన వారు అమర్ నాథ్, సాయి కుమార్, అన్వేష్ రాజు, రమేష్, సంపత్, అశోక్, సిద్దు, రాజేష్, జీవన్, అభిలాష్, విజయ్, శంకర్, బాలు, సంపత్, జీవన్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుంకుమేశ్వర స్వామి దేవస్థానములో కార్తీక మాస నాగుల చవితి వేడుకలు





**-మహా అన్నదాన కార్యక్రమం ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు**

**పరకాల, నవంబర్ 16, మనం న్యూస్ :** పరకాల పట్టణంలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైనటు వంటి శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక మాసోత్స వ పూర్వక వజ్ర గ్రథిత పాశు పత మహా రుద్రయాగ సహిత ఆకాశదీపోత్సవ మహా అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో గురువారం రోజున రామాల భాగ్యలక్ష్మి వెంకట రమణయ్య దంపతుల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము చిత్తురు వాస్తవ్యులు మహా అన్నదాన కార్యక్రమము నిర్వహించగా అల్పాహార ఏర్పాట్లను జూలూరి పద్మ - బిక్షపతి కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో స్వామి వారి దర్శనమునకు వచ్చేసిన భక్తులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరమ శివుని ప్రార్థించుటకు అతి శ్రేష్టమైన కార్తీక మాసంలో స్వామి వారిని దర్శించుకుని వారి ముక్తిని పొందాల ని భక్తులు భక్తిశ్రద్ధలతో మహా అన్నదాన కార్య క్రమాలు నిర్వహిస్తూన్న దాతలకి మరియు వారికి సహకరిస్తున్న భక్త మహాశయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నేడు అనగ శుక్రవారం నాగుల చవితిని పురస్కరించు కొని శివభక్తురాళ్ళు పరకాల మహిళా సోదరి మణులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు, విద్యుత్ దీపాలంకరణ సుందరీకరణ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నాగుల చవితి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకొని స్వామివారి కృపకు ప్రాప్తులు కావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండలి, ఆలయ అర్చకులు కోమాళ్ళపల్లి నాగభూషణ శర్మ కార్యనిర్వాహణ అధికారి వెంకటయ్య భక్తులు పాల్గొనడం జరిగింది.

## పాలకుర్తిలో కాంగ్రెస్ జోరులో ఖాళీ అవుతున్న బిఆర్ఎస్ కారు

**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డి**





పాలకుర్తి, నవంబరు 16, మనం న్యూస్ : మండలం లోని తీగారం, శాతాపురం, విష్ణూరు, చెన్నూరు, రాఘవాపురం, ముత్తారం, ఈరవెన్ను, గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో తీగారం, శాతాపురం సర్పంచులు పోగు రాజేశ్వరి శ్రీనివాస్, పసలాది సుశీల వెంకటేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, చెన్నూరు ఉపసర్పంచ్ ఆకారపు ఉపేందర్, వల్మిడి మాజీ సర్పంచ్ బీసు లలిత యాదగిరి ఆధ్వర్యంలో గురువారం బిఆర్ఎస్ నుండి 1000 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినారు. వారికీ కండువలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ లో సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని విమర్శించారు. నియోజకవర్గం లో ఎలాంటి అభివృద్ధి చేయకుండ ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. పాలకుర్తిలో కనీసం జూనియర్ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ప్రజలందరు కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తున్నారని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి కానుకగా ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని చెప్పారు. మహిళలకు 2,500, నెలకు 500 రూపాయలకే గ్యాస్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం నిరుద్యోగులకు చదువుకునేందుకు విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. తనను ఎన్నికల్లో పోటీ చేయకుండా అనేక అడ్డంకులు సృష్టించాడని అన్నారు. రాబోయే ఎన్నికల్లో యశస్విరెడ్డిని ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిరణ్ కుమారస్వామి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, జలగం కుమార్, బొమ్మగాని కుమార్, భాస్కర్ బీరు సోమేశ్వర్, మహేందర్ రెడ్డి, నల్ల మాస రమేష్, ఐలేష్ యాదవ్, కార్పొరేటర్ శ్రీనివాస్, నరకం ఎల్లయ్య, శ్రీకాంత్, ప్రభాకర్, సాలేంద్ర, వెంకన్న, బీసీ యాదగిరి, రవీందర్రావు, మల్లారెడ్డి, దామోదర్ రెడ్డి, చిలువేరు కృష్ణమూర్తి, సత్తిరెడ్డి, భాస్కర్, మణెమ్మ, నీరెడ్డి చంద్రయ్య పాల్గొన్నారు.




# పేదల పక్షపాతి సిపిఎం పార్టీ

**-ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా**
**-కారం పుల్లయ్య**
**కాంగ్రెస్ పార్టీ పోదెం వీరయ్య, కుంజ సత్యవతి, పేద ప్రజలను దోచుకున్నారు**
**-సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు సూడి కృష్ణారెడ్డి**





**వాజేడు, నవంబర్ 16, మనం న్యూస్ :** అనునిత్యం పేదల ప్రక్షాన పేదల సమస్యలపై పోరాడే సిపిఎం పార్టీని ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తానని సిపిఎం పార్టీ భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య అన్నారు. సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల ఇంటింటి ప్రచారం గురువారం వాజేడు మండలంలో ఆరు గుంటపల్లిలో ప్రారంభమై ప్రగల్లపల్లి, మొరమూరు, కొప్పుసూరు, గణపురం, మోట్లగూడెం, అరుణాచలపురం, కొంగాల, జగన్నాధపురం, జంగాలపల్లి, నాగారం, వాజేడు, పూసూరు, దూలాపురం, సుందరయ్య కాలనీ, ఇప్పగూడెం, మీదుగా గుమ్మడిదొడ్డి వరకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచారంలో వాజేడు మండలంలో గల సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు, చిన్న పెద్ద తేడా లేకుండా ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కారం పుల్లయ్యను అనుసరిస్తూ సిపిఎం పార్టీని ఆదరించాలంటూ ప్రతి గడపగడపకు ఎర్రజెండాను గుర్తు చేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో ప్రజలతో మమేకమై సిపిఎం పార్టీ చేసిన పోరాటాలను సాధించిన విజయాలను ప్రజలకు గుర్తు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం సిపిఎం పార్టీ ఎమ్మెల్యే కుంజా బొజ్జి, సున్నం రాజయ్య వలనే నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని నిత్యం పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండా పార్టీ అని, పోడు భూములకు పట్టాలు, తునికాకు బోనస్, కూలి రేట్ పెంపు, మొదలగు పోరాటాలు చేసి సాధించిన ఘనత సిపిఎం పార్టీని పేదలకు ఇంటి జాగ కోసం గుడిసెలపోరాటం నిర్వహిస్తుందని ఇలాంటి పోరాటాలు ఎప్పుడైనా కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు చేశాయాఅని సూటిగా ప్రశ్నించారు. సూడీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పోదెం వీరయ్య, దివంగత కుంజా సత్యవతి, లు కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి అభివృద్ధి చేయకపోగా పేద ప్రజలను దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే పోదెం వీరయ్య సమాజంలో సామాజిక వివక్షకు గురయ్యే దళితుల వద్ద దళిత బంధు పేరుతో లక్షల రూపాయలు దండుకున్నారని అన్నారు. ఎమ్మెల్యే టికెట్ కోసం పార్టీలు మారే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు అని ఆయనకు పేదల సమస్యలు తెలియవని గెలిచిన ఓడిన డాక్టర్ వృత్తిని కొనసాగిస్తారని ఇలాంటి నీతి నియమాలు లేని వారికి ఓట్లు వేసి గెలిపిస్తే తర్వాత ఇబ్బందులు తప్పవని ఎద్దేవ చేశారు. పోరాట చరిత్ర కలిగిన ప్రశ్నించే గొంతుకైనా కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపాల్సిన ఆవశ్యకత భద్రాచలం నియోజకవర్గానికి అవసరమని తెలిపారు. కనుక ఎర్రజెండా పార్టీ అయిన సిపిఎం ను ఆదరించి అత్యధిక మెజార్టీతో కారం పుల్లయ్యను గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రెడ్డి సాంబశివరావు, రత్న రాజేందర్, వాజేడు మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, సిపిఎం నాయకులు జజ్జరి దామోదర్, బచ్చల కృష్ణ బాబు, గుగ్గిళ్ళ దేవయ్య, తోలే ముత్తయ్య, బత్తుల సంతోష్ తదితర నాయకులు పాల్గొన్నారు.